# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 25 జూన్ 2024




కాబినేట్ మీటింగ్‌లో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

### ఖాతాదారుడికి తెలియకుండానే

## రూ.1,80,000 గల్లంతు

### చేనేత నాయకుడు రమేష్ సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు

**పీలేరు, జూన్ 24 ప్రభాతవార్తః**



జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి రమేష్ తన ఖాతాలో నుంచి తనకు తెలియకుండానే రూ.1,80,000లు గల్లంతైనట్లు వాపోయారు. వివరాలు పట్టణంలోని తిరుపతి రోడ్డులో ఉన్న చౌడేశ్వరినగర్‌లో నివాసమున్న జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి సిప్పాల రమేష్ పట్టణంలోని బరోడా బ్యాంకులో ఖాతా కలదు. అక్కడ ఆ బ్యాంకు నుంచే అనేక లావాదేవీలు జరుగుతున్నవి. ఈ నేపథ్యంలో రమేష్‌కు గత వారం బుధవారం రోజు తన చరవాణిలోని 8897222456 సిమ్ పనిచేయక బ్లాక్‌లో పడిపోవడంతో మరమ్మత్తు కోసం పీలేరులోని ఓ సెల్‌షాపు వద్ద ఇచ్చాడు. అదే నెంబరుతో శనివారం రోజు నూతన సిమ్ తీసుకున్నాడు. మధ్యలో ఆదివారం కావడంతో సోమవారం తన సిమ్ రియాక్టు అయ్యింది. వెంటనే తనఖాతాలో నుంచి రూ.1,80,000 డ్రా చేసినట్లు మెసేజ్ రావడంతో రమేష్ ఖంగుతిన్నాడు. స్థానిక బరోడా బ్యాంకు మేనేజర్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయాలని సమాధానమిచ్చాడని తెలిపారు. పీలేరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వారు సైబర్ క్రైమ్ ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారని తెలిపారు. తన కుమారుడి వివాహం కోసం ఇతరులు దగ్గర నుంచి వడ్డీకి ఆరులక్షల రూపాయలు తెచ్చుకున్నాడని అందులో 1,80,000 పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నాడని పేర్కొన్నారు. తన ఫోన్ నుంచి ఎవరికైనా ఓటీపీలు గానీ, మెసేజ్‌లు గానీ, లింకులుగానీ, చెయ్యలేదని అకస్మాత్తుగా తన ఖాతాను హ్యాక్‌చేయడం జరిగిందని ఇందు నిమిత్తం స్టేట్ మెంటు కూడా బ్యాంకు వారికి సమర్పించడం జరిగిందని తెలిపారు. సైబర్ క్రైమ్ అధికారులు, బ్యాంకు అధికారులు స్పందించి తగు న్యాయం చేయాలని కోరారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**కడప, జూన్ 24, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ విజయరామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయరామరాజుతోపాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, డిఆర్ఓ గంగాధర్‌గౌడ్, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ చంద్రమోహన్‌లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించాలరు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ అర్జీలకు అధికారులు క్షుత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అంతేకాకుండా వైఎస్ఆర్ జిల్లాను డయేరియా రహిత జిల్లాగా మార్చేందుకు అధికారులందరూ కృషి చేయాలన్నారు. వర్షాకాలంలో ఎక్కడా కూడా తాగునీటి కలుషితం కాకుండా, మురికినీటి కుంటలు లేకుండా మున్సిపల్, పంచాయతీ అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రజారోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేయాలన్నారు. ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో క్లోరిన్ టాబ్లెట్స్, పబ్లిక్ కుళాయి వద్ద బ్లీచింగ్ పౌడరు వేయాలని, విద్యాసంస్థలు, పబ్లిక్ గ్యాదరింగ్ ప్రదేశాలు, మార్కెట్‌లను పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలన్నారు. నీటి నిల్వలు ఉన్న చోట గంబూజియా చేపలను పెంచాలని స్మాబండిత్, అధికారులను ఆదేశించారు. అనంతరం అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించాలరు. ఈ అర్జీదారులలో తొండూరు మండలం ఇనగలూరు గ్రామానికి చెందిన శోభారాణి తనకు వితంతు పింఛను మంజూరు చేయాలని, బికోడూరు మండలం మున్నిల్లి గ్రామానికి చెందిన దళితురాలైన గుర్రమ్మ తన ఆధీనంలో ఉన్న భూమిని ఇతరులు ఆక్రమించుకున్నారని, తన భూమిని ఇప్పించాలని, బద్వేలు మండల కేంద్రానికి చెందిన శ్రీనివాసులు తన కుమారునికి గండి క్షేత్రం గురుకుల పాఠశాలల నందు అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకున్నానని, సీటు ఇప్పించాలని కలెక్టరు దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రొద్దుటూరులో దారుణ హత్య

**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 24, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు వైఎంఆర్ కాలనీలో ఉన్న వెంకట మహేశ్వరరెడ్డి హత్యకు గురయ్యారు. ఈయన భారతి సిమెంటు ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. హత్య చేసిన వ్యక్తి భూమిరెడ్డి రామచంద్రారెడ్డి అని ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు. సంఘటనా స్థలంలో కనిపించని మృతదేహం. ఇళ్లంతా రక్తం మరకలు, శరీర భాగాలు ఉన్నాయి. నిందితుడే మృతదేహాన్ని తీసుకొని వెళ్లి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. తన కుమారుడిని రామచంద్రారెడ్డి హత్య చేశాడని మృతుడి తల్లి సుబ్బరత్నమ్మ ఆరోపించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సెంట్రలైజ్డ్ ఏసీతో ఆధునీకరణ

**– డిజిటల్ సేవలే లక్ష్యంగా ఎల్ఐసీ శ్యాంసుందర్, పునీల్‌కుమార్**

**కడప వైద్యవిభాగం, జూన్ 24, ప్రభాతవార్త:**

కడపలో ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయం ప్రారంభించి 47 సంవత్సరాలైందని, డిజిటల్ సేవలే లక్ష్యంగా డివిజనల్ కార్యాలయాన్ని సెంట్రలైజ్డ్ ఏసీ సేవలతో ఆధునీకరించుకోవడం సంతోషించదగ్గ విషయమని జోనల్ మేనేజర్లు ఎల్.కె.శ్యాంసుందర్, పునీత్‌కుమార్ అన్నారు. సోమవారం జ్యోతి ప్రజ్వలనతో వారు కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడారు. కస్టమర్ల ఆకాంక్షలు పెరిగాయని, వారికి డిజిటల్ సేవలందించే దిశగా పయనిస్తున్నామన్నారు. డివిజనల్ ఆఫీస్ ఆధునీకరణ నాణ్యమైన రీతిలో కేవలం ఆరు నెలల కాలంలో పూర్తి చేయడం అరుదైన విషయమని చీఫ్ ఇంజినీర్లు ఎంఎంపీ శ్రీనివాసరావు, ఆర్ఎల్ఎన్ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ జీకేఆర్‌వీ రవికుమార్, ఇంజినీరింగ్ అధికారులు శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, డివిజనల్ మేనేజర్లు సత్య శ్రీనివాస్, సత్యప్రసాద్, చలపతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

**– స్పందన గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ లోసారి సుధాకర్**

**కడప క్రైం, జూన్ 24, ప్రభాతవార్త:**



బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్‌క్రైం బారిన పడ్డ బాధితులకు ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీసు అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజలకు సైబర్ క్రైంకు సంబంధించి ఎలాంటి సమస్యలున్నా ఆన్‌లైన్ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. సైబర్‌క్రైం.గో.ఇన్ ద్వారా నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ)లో మరియు టోల్‌ఫ్రీ నంబరు 1903కి ఫిర్యాదు చేయొచ్చని ప్రజలకు జిల్లా ఎస్పీ సూచించారు. సూచించారు.

### ఏడేళ్ల క్రితం హత్య కేసులో ముద్దాయికి

## యావజ్జీవ కారాగార శిక్ష

**– రూ.1.50లక్షలు జరిమానా**

**– తీర్పు వెలువరించిన 2వ ఏడీజే కోర్టు**

**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 24, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు టుటౌన్ పరిధిలో దాదాపు 7 సంవత్సరాల క్రితం హైంధవి(21) అనే యువతి దారు ణ హత్య కేసులో ముద్దాయి నవీన్‌కుమార్‌కు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.1.50లక్షలు జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు సెకండ్ ఏడీజే కోర్టు జడ్జీ జి.ఎస్.రమేష్‌కుమార్ తీర్పు ఇచ్చారు. ముద్దాయి చిం తకుంట నవీన్‌కుమార్ రోడ్డు మీద వెళ్తుండగా తన బైకులో పెట్రోలు అయిపోవడంతో అటుగా వస్తు న్న హైంధవి తెలిసిన వ్యక్తి కావడంతో విషయం కనుక్కోవడం జరిగింది. పెట్రోలు అయిపోయిందని చెప్పడంతో ఆమె తన స్కూటరులో తీసుకొని తనను ఇంటి వద్ద దించి నీవు పెట్రోలు బంకులో పెట్రోలు పట్టించుకొని తన బైకు తెచ్చివ్వాలని తెలపడంతో వెళ్లాడు. ఇంటి దగ్గర హైంధవి తల్లిదం డ్రులు ఎవరూ లేకపోవడంతో ముద్దాయి నవీన్‌కుమార్ హైంధవిపై బలవంతం చేసి చేయిపట్టుకొని అసభ్యకరంగా ప్రవర్తించాడు. ప్రతిఘటించిన హైంధవిని కత్తితో పొడిచి తన బంగారు గొలుసు, కమ్మలు తదితర బంగారు వస్తువులు అపహరించి ఆమె బైకులో పరారయ్యాడు. తన మృతురాలి తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన సీఐ సదాశివయ్య ముద్దాయిని అరెస్టు చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో విచారణ జరిగి సోమవారం నేరం రుజువు కావడంతో ముద్దాయికి యావజ్జీవ కారాగారశిక్ష, రూ.1.50లక్షలు జరిమానా విధించింది. ఈ కేసును పీపీ బి.రాంప్రసాద్‌రెడ్డి తన బలమైన వాదనలతో ముద్దాయికి శిక్ష పడేలా వాదించారు. సాక్షులను కోర్టుకు హాజరు పరిచి ముద్దాయికి శిక్ష పడేలా చేసిన కోర్టు మానిటరింగ్ సిబ్బంది నాగరాజు, రూరల్ పీఎస్ రామాంజనేయులు, టుటౌన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ప్రత్యేకంగా అభినందించారు.

### బీసీ ప్రజా చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో

# వరదకు సత్కారం

**ప్రొద్దుటూరు, జూన్ 24, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా 6వ సారి విజయం సాధించిన నంద్యాల వరదరాజుల రెడ్డికి బిసి ప్రజా చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సంధర్భంగా సమాఖ్య నాయకులు బొర్రా రామాంజనేయులు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజులు పూలమాలలతో సత్కరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ తనకు ఆత్మీయ సత్కారం ఏర్పాటుచేసిన బిసి ప్రజాచైతన్య సమాఖ్య నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు. కానీ ఇలాంటి సత్కారాలు, సన్మానాలు ఇష్టం లేదని ఇలాంటి వాటి వల్ల మనిషికి గర్వం పెరుగుతుందని నేను మీలో ఒకడిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ ఆత్మీయయ సత్కార కార్యక్రమానికి బొర్రా రామాంజనేయులు అధ్యక్షత వహించగా సమాఖ్య గౌరవ సలహాదారులు డాక్టర్ గురుమూర్తి, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ చైర్మెన్ హరి నారాయణ, ఎన్జీవో సంఘం నేత చంద్రమౌళి, సమాఖ్య కోశాధికారి మడక సంటయ్య, ఉపాధ్యక్షులు వేల్పుల భాస్కర్‌యాదవ్, కార్యదర్శులు భాస్కరరావు, బిసి పుల్లయ్య, టీచర్ శ్రీను, బత్తుల శ్రీనివాసులు, చౌడయ్య, పరమేశ్వరరావు, కృష్ణయ్య పాల్గొన్నారు.

# మంచిరోజులొస్తాయి.. భయపడొద్దు

**పులివెందుల, జూన్ 24, ప్రభాతవార్త ః**

మనకు మంచిరోజులొస్తాయి, ఎవరూ భయపడకూడదని, కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందామని మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పులివెందుల పర్యటనలో భాగంగా సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌ను కలిసిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో మనం చేసిన మంచి ఉందని, మన పట్ల ప్రజలకు విశ్వాసం ఉందన్నారు. మళ్లీ ప్రజల్లోకి వస్తానని, భవిష్యత్తు మనదేనని వైఎస్ఆర్‌సీపీ శ్రేణులకు జగన్ ధైర్యం చెప్పారు. వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ నేతలతో కూడా చర్చించారు. కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ అండగా ఉంటుందని, అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న కాలంలో ప్రతి కార్యకర్తకు తనతోపాటు వైఎస్ఆర్‌సీపీ తోడుగా ఉంటుందని, వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. నిరంతరం ప్రజాశ్రేయస్సుకు అనుగుణంగా అడుగులు వేయాలని శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులు, కడప మేయర్ సురేష్‌బాబు, వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి, జిల్లా, నియోజకవర్గంలోని ముఖ్యనేతలు పాల్గొన్నారు.

**– ఆప్యాయంగా పలకరింపు ః**

జగన్‌ను కలిసేందుకు జిల్లాలోని నలుమూలల నుండి భారీగా జనం తరలివచ్చారు. ఆప్యాయంగా పలకిరస్తూ వారి నుంచి వినతులు స్వీకరించారు. పులివెందులకు భారీగా తరలివచ్చిన వైఎస్ఆర్‌సీపీ శ్రేణులను ఓపికతో జగన్ పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. ధైర్యంగా ముందుకు వెళ్లాలని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పులివెందులలోని క్యాంపు కార్యాలయం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది.

**– ముగిసిన వైఎస్ జగన్ పర్యటన ః** మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందులకు వచ్చి మూడు రోజుల పాటు అందుబాటులో ఉన్నారు. వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు, అభిమానులతో ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ వారి నుండి వినతులు స్వీకరించారు. జగన్‌ను కలిసేందుకు మూడు రోజుల పాటు ఉమ్మడి జిల్లాల నలుమూలల నుండి భారీగా అభిమానులు తరలివచ్చారు. సోమవారం మధ్యాహ్నం వరకు ప్రజాదర్బార్ నిర్వహించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి భారతిలు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బెంగళూరులోని నివాసానికి చేరుకున్నారు.



**– ముఖ్య నాయకులపై ఆగ్రహం ః** వైఎస్ఆర్‌సీపీ ముఖ్య నాయకులపై ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, కానీ కష్టపడిన వారికి కాకుండా వేరే వారికి పనులు కట్టబెట్టడం జరిగిందని పలువురు ఆరోపించడంతో ఈ విషయమై ముఖ్య నేతలను జగన్ మందలించినట్లు తెలుస్తోంది. వందల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉంటే తమ దృష్టికి తీసుకురాలేదని ఆ నేతలపై జగన్ అసహనం వ్యక్తం చేశారు.

## అమ్మవారి శాలలో 28 నుంచి అధ్యాత్మిక ప్రవచనాలు

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 24, ప్రభాతవార్త:**

జూన్ 28, 29, 30వ తేదీలలో అనగా శుక్ర, శని, ఆదివారములలో ప్రతి రోజు సాయంత్రం 6గంటలకు డాక్టర్ బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రీచే భాగవతాంతర్గత ప్రహ్లాద చరితము, నృసింహ అవతార ఘట్టము మరియు నవవిధ భక్తి మార్గములు-ఉపాసన అనే అంశములపై విశేశ ప్రవచనములు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారి శాల నందు జరుగునని ఆర్యవైశ్య సభ కార్యదర్శి మురికి నాగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు.



# తుమ్మలపల్లె ఫారెస్ట్ బీట్‌లో టాస్క్ ఫోర్స్ దాడులు

**ఇద్దరు స్మగ్లర్లు అరెస్ట్-ఎర్రచందనం దుంగలు స్వాధీనం**

**రాజంపేట అర్బన్, జూన్ 24, ప్రభాతవార్త:**

రాజంపేట ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని తుమ్మలబైలు అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా చేసునతన్న ఇద్దరు స్మగ్లర్లను అరెస్ట్ చేయడంతో పాటు వారి నుంచి 5ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ అయిన తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఐపీఎస్ ఆదేశాలతో, ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచనలతో ఆర్ఎస్ఐ టి.రాఘవేంద్ర టీమ్ ఆదివారం సాయంత్రం నుంచి అన్నమయ్య జిల్లా రాజంపేట పరిధిలోని తుమ్మలబైలు సెక్షన్ వద్ద కూంబింగ్ చేపట్టారు. సోమవారం ఉదయం బట్టెదుకోన, పుట్టంగి మడుగు మీదుగా బలసలమీది వైపు వెల్లారు. ఆ ప్రాంతంలో కొందరు వ్యక్తులు ఎర్రచందనం గుంగలను మోసుకొని వెళుతూ కనిపించారు. వారిని టాస్క్ ఫోర్స్ పోలీసులు చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, వారు దుంగలను పడేసి పారిపోయారు. వారిని వెంబడించి ఇద్దరు స్మగ్లర్లను పట్టుకోగలిగారు. వారిని తమిళనాడు వేలూరు జిల్లా ఆనైకట్టుకు చెందిన పొన్ను స్వామి రాజి(36), ప్రభు వెల్లియన్(30) లుగా గుర్తించి అరెస్ట్ చేశారు. వీరి నుంచి 5ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారి సమాచారం మేరకు మరి కొంతమంది అడవుల్లో ఉన్న తెలుసుకున్నారు. వారి కోసం టాస్క్ ఫోర్స్‌గా గాలింపులు చేపట్టింది. పట్టుబడిన వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించగా, ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రభుత్వ ఆస్థులు, వక్ఫ్‌బోర్డు, దేవదాయ భూములను పరిరక్షణ చేయాలని ఎమ్మెల్యేకి వినతి

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 24, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆస్థులు అయిన చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, కాలువలు, రోడ్లు మరియు వక్ఫ్ బోర్డు, దేవదాయ భూములను అక్రమణదారుల నుండి పరిరక్షించాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి మైనార్టీ నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు షేక్ మాబుషరీఫ్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ ఆస్థులు మరియు వక్ఫ్‌బోర్డ్, దేవదాయ భూములను అక్రమణలో ఉన్నాయని, భూగర్భ జలాలు అంతరించిపోతున్నాయని, పంట కాలువలు ద్వారా నీళ్ల అందక పంటలు ఎండిపోతున్నాయని, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. పాడి పరిశ్రమపై ఆధారపడే రైతు కూలీలకు జీవనం లేదని, అక్రమణల వలన పశు పక్షాదులకు తిండి లేక పశువులు కబేలాలలకు తరలిస్తున్నారని అన్నారు. ఆస్థులను పరిరక్షించడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు వక్ఫ్ చట్టాన్ని తీసుకువచ్చి వక్ఫ్ బోర్డు ఏర్పాటుచేసి వీటితో పాటు వీరి పరిరక్షణ కోసం 12ఉన్నత శాఖలకు అధికారాలు ఇచ్చాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆస్థుల పరిరక్షణ కోసం జీవో నెంబర్ 188 ఉత్తర్వులను ఇవ్వడం జరిగిందని, ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ ఆస్థులు ఆక్రమణ దారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆక్రమణలు తగ్గడం లేదన్నారు. ప్రభుత్వ ఆస్థులు మరియు దేవదాయ వక్ఫ్ బోర్డ్ ఆస్థులను యపరిరక్షించాలని భవిష్యత్తు కాలంలో వీటి అక్రమణలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలని, ప్రహరీ గోడలు నిర్మించి సంబంధిత అధికారులతో చర్చించి సంబంధిత అధికారులతో చర్చించి ఈ సమస్యలను పరిష్కరించాలన్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే శాఖా పరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మాలిక్, పాలాజి, శేఖర్, రమణ, ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు, మాబుషరీఫ్, నాగేశ్వరమ్మ, బాష, మహమ్మద్, ఏవాన్, మున్న పాల్గొన్నారు.

## అన్ని దానాలలోకెల్లా విద్యాదానం చాలా గొప్పది

బద్వేలు అర్బన్, జూన్ 24 (ప్రభాతవార్త) :



అన్ని దానాలలోకెల్లా విద్యాదానం చాలా గొప్పదని అర్బన్ సీఐ యుగంధర్ అన్నారు. సోమవారం తిరుమల ట్రస్ట్ వారి సహకారంతో బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో కోటిరెడ్డినగర్ ఎంపీపీ పాఠశాలలోని విద్యార్థులకు తిరుమల ట్రస్ట్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన విద్యాసామాగ్రిని అర్బన్ సీఐ యుగంధర్, ఆర్యవైశ్యవర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, పాటశాల ప్రధానోపాధ్యాయులు ఓబుళరెడ్డితో పాటు పలువురి చేతుల మీదుగా విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందించారు. ముందుగా సీఐ యుగంధర్, కేవి. సుబ్బారావుతోపాటు పలువురికి పాఠశాల ఉపాధ్యాయులు సాదరంగా ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం సీఐ యుగంధర్ మాట్లాడుతూ తిరుమల ట్రస్ట్‌వారు గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని ప్రతి సంవత్సరం విద్యాసామాగ్రిని ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. విద్యాదానం చాలా గొప్పదన్నారు. కావున విద్యార్థులందరూ కూడా చిన్న వయసు నుంచే క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి విషయాన్ని గౌరవిస్తూ ముందుకు పోవాలన్నారు. అపుడే అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోగలుగుతారన్నారు. అనంతరం బాలాజీ గ్రూప్ ఎండీ. కేవి.సుబ్బారావు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ సత్యనారాయణ, బ్రహ్మదేవుని యర్రంరెడ్డిలు మాట్లాడుతూ తిరుమల ట్రస్ట్ వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రి అందించేందుకు సహకరించాలన్నారు. విద్యార్థి దశనుంచి బాగా చదివినపుడే అనుకున్న స్థితికి చేరుకోగలుగుతారన్నారు. అనంతరం పలువురు విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పాటశాల ప్రధానోపాధ్యాయులు సింగన ఓబుళరెడ్డి, పి.విశ్వనాథరెడ్డి, నరేంద్రకుమార్‌తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## 40శాతం రాయితితో వేరుశనగ కాయలు పంపిణీ

ముద్దనూరు, జూన్ 24, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని బొందలకుంట మరియు శెట్టివారిపల్లె ఆర్బీకేలల్లో 40శాతం రాయితీతో సోమవారం నాడు వేరుశనగ కాయలను పంపిణి చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి. వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొందలకుంట గ్రామ ఎంపీటీసీ మెంబర్ వెంకట సుబ్బయ్య చేతులమీదుగా రైతులకు వేరుశనగా ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతులకు కనిష్టముగా 30కిలోలు, గరిష్టంగా 90కిలోలు చొప్పున 40శాతం రాయితీతో పంపిణీ చేసినట్లు తెలిపారు. బొందలకుంట ఆర్బీకే పరిధిలో 106 ప్యాకెట్లు, అలాగే శెట్టివారిపల్లె ఆర్బీకేలో 60ప్యాకెట్లు, కొర్రపాడు ఆర్బీకేలో 62 ప్యాకెట్లను రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు తమ పొలంలో విత్తనం వేసుకొని, సాగు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విత్తనం వేసే ముందు ట్రైకోడెర్మవిరిడి అనే శిలీంధ్రంతో ఒక కిలో విత్తనానికి 8గ్రాములు కలిపి విత్తనశుద్ధి చేసుకొని విత్తనం వేసుకోవాలని కోరారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయడమే తమ ఉద్దేశం అన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకొని డబ్బులు చెల్లించిన ప్రతి రైతు ఆర్బీకే సిబ్బందిని సంప్రదించి వేరుశనగ ప్యాకెట్లను తీసుకొని వెళ్లాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది టి.ప్రశాంత్‌కుమార్, యం.రాధ మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## డయేరియా సీజన్ వ్యాధులపై సదస్సు

దువ్వూరు, జూన్ 24, ప్రభాతవార్త:



మండల పరిషత్ కార్యాలయం నందు సోమవారం వర్షాకాలం మొదలు అయినందున డయోరియా, ఇతర సీజనల్ వ్యాధులపై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎంపీడీఓ సుగుణ శ్రీ, వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబులు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న మంచీనీటి ట్యాంకులను వారానికి ఒక సారి శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలన్నారు. పైపులైన్లకు మరమ్మత్తులు చేసి కలుషితం కానీ నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. అలాగే ఈ గ్రామాల్లో కానీ వీధుల్లోకాని నీరు నిల్వ ఉండకుండ చూడాలన్నారు. డయేరియా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహణ కల్పించాలని తెలిపారు. ఈ సదస్సులో ఈఓపిఆర్డి శివప్రసాద్, ఏఈ శివకుమార్, సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినికి వివిటిలో ఉచితంగా సీటు

రాజంపేట అర్బన్, జూన్ 24, ప్రభాతవార్త:

రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వేలూరుఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటి ఉచిత సీట్ లభించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విభాగంలో జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని కె.సాయి శ్వేతకు వేలూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి యూనివర్సిటి నందు ఉచిత సీటు(హాస్టల్ ఫీజు, అడ్మిషన్ ఫీజు లేకుండా) ఇవ్వడం జరిగింది. వరుసగా మూడోసారి కళాశాల నుంచి వివిటి నందు ఉచిత అడ్మిషన్ పొందడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ వెంకట రమణరాజు హర్షం వ్యక్తం చేశారు. రాజంపేట కళాశాల నుండి వివిటి నందు ఉచిత అడ్మిషన్ పొందిన కీర్తి(2021-2022), యు.శివ సాయి కార్తీక్(2022-2023), కె.సాయి శ్వేత(2023-2024)లను కళాశాల సోమవారం జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకట రమణరాజు జ్ఞాపికతో సత్కరించడం జరిగింది. వరుసగా హ్యాట్రిక్ సాధించడానికి కారణమైన కళాశాల విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించడం జరిగింది.

## ఆక్రమణలను డిప్యూటి సీఎం దృష్టికి తీసుకెళతాం

బద్వేలు అర్బన్, జూన్ 24 (ప్రభాతవార్త) :




బద్వేలు రోజురోజుకు పెరుగుతున్న కబ్జాలను, ఆ కబ్జాలకు పాల్పడుతున్న వైసీపీ నాయకుల అరాచకాలను డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి వారిపై చర్యలు తీసుకునేలా చూస్తామని జనసేన పార్టీ సమన్వయ కర్త బసివి రమేష్ అన్నారు. సోమవారం స్థానిక జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా వైసీపీ హయాంలో ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లతో పాటు మరికొంతమంది ముఖ్య నాయకుల కనుసన్నలలో కబ్జాలు పెరిగిపోతున్నాయని దీనిపై సంబంధిత అధికారులు దృష్టిసారించకపోవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి తగిన శిక్ష వేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మండల నాయకులు తరుణ్, వెంకటేష్, అనిల్, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ ముఖ్య లక్ష్యం

రాజంపేట అర్బన్, జూన్ 24, ప్రభాతవార్త:



జగన్ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సర్వనాశనం అయిందని అయినా ప్రజల సంక్షేమం కోసమే అన్నా క్యాంటీన్‌లను పునరుద్ధరిస్తున్నామని తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు పేర్కొన్నారు. రాజంపేట ఆర్అండ్‌బి బంగ్లా ఆవరణలో ఉన్న అన్నా క్యాంటీన్ ఆయన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు ఓడించినా వైసీపీ ఆశ చావలేదన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, చెప్పిన మాట ప్రకారం పెంచిన పెంపుతో సహా అదనంగా గడిచిన మూడు నెలకి 3000రూపయాలు కలిపి 7000రూపాయల మొత్తాన్ని ఒకటో తేది నాడే పింఛన్ దారులకు అందిస్తామని మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారని అన్నారు. అలాగే పేద ప్రజల ఆకలి తీర్చడమే, మా ప్రభుత్వ లక్ష్యంగా గత ప్రభుత్వం మూసివేసిన అన్న క్యాంటీన్ మరలా పున: ప్రారంభిస్తూ పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో ఐదు రూపాయలకే పట్టెడు అన్నం పెడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాంబాబు, నారాయణ, విఆర్ఓ సుబ్రమణ్యం, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రమణ్యం, రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రమణ్యం నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, పార్టీ నాయకులు రాజేష్, మనుబోలు వెంకటసుబ్బయ్య, మాజీ డైరెక్టర్ గుల్జార్ బాష, తెలుగుయువత పార్లమెంట్ అధికార ప్రతినిధి పరశురాం నాయుడు, పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సూర్యనారాయణరాజు, రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్.సతీష్‌కుమార్ రాజు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు జడ శివకుమార్, నాయిబ్రాహ్మణ రాష్ట్ర నాయకులు రామకృష్ణ, ఐ టీడీపీ మేడా ముని, తెలుగుయువత పట్టణ ప్రధాన కార్యదర్శి సుహేల్, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

దువ్వూరు, జూన్ 24, ప్రభాతవార్త:

నూతన ప్రభుత్వం ప్రతి సోమవారం చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వినతి పత్రాలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తాం అని తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ సుగుణ శ్రీలు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు అందజేసిన వినతిపత్రాలను తీసుకొని వాటిని సంబంధిత అధికారులకు పంపారు. అనంతరం కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు సుబ్రమణ్యం, శివప్రసాద్, వీరారెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా సేవలో మానవతా సంస్థ

కడప వైద్యవిభాగం, జూన్ 24, ప్రభాతవార్త:

ముఖ్యంగా యువతలో మానవతా సంస్థ గురించి అవగాహన కల్పిస్తామని మానవతా సంస్థ నూతన శివ బైరెడ్డి విష్ణు మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. 2024-25 సంవత్సరానికి గాను మానవతా సంస్థ నూతన కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. నూతన అధ్యక్షులుగా బైరెడ్డి శివమోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బాల ఎల్లారెడ్డి, బీవీ సుబ్బరాయుడు, కృష్ణారెడ్డి, సమ్మెట సత్యనారాయణ, సుబ్బయ్య, రాచమల్లు ఉషా తులసమ్మ నూతన కార్యవర్గంలో ఎన్నుకోబడ్డారు. కార్యక్రమం మానవతా సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో బైరెడ్డి రామకృష్ణారెడ్డి, రాటాల గోపీ, సుబ్బరాయుడు, సుబ్రమణ్యం, వెంకట సుబ్బయ్య, వీరారెడ్డి, శివ శంకర్‌రెడ్డి, పాత కమిటీ సభ్యులు మానవతా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

కడప క్రైం, జూన్ 24, ప్రభాతవార్త:

వల్లూరు మండలం చెరువుకిందపల్లికి చెందిన కుంచం అనంతరెడ్డి(30) గత 2 రోజుల నుంచి కనిపించడం లేదని, కడపకు వచ్చి ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఓ హోటల్‌కు వచ్చి స్నేహితులతో కలిసి తిరిగి వైజంక్షన్‌లో కోచింగ్ సెంటర్‌కు వెళ్లి తిరిగి రాలేదు. ఈ సంఘటనపై అతని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం రాత్రి కేసు నమోదు చేసినట్లు చిన్నచౌకు ఎస్సై మహ్మద్ రఫీ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు చిన్నచౌకు సీఐ సెల్ 9121100520, ఎస్సైలు 9121100521, 9121100522 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## 27వ వార్డులో టిడిపి విజయోత్సవ సంబరాలు

ప్రొద్దుటూరు, జూన్ 24, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 27వ వార్డులో మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా నంద్యాల వరదరాజుల రెడ్డి అఖండ విజయం సాధించిన సంధర్భంగా సోమవారం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సోదరులు నంద్యాల రాఘవరెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ జబీవుల్లాలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వెల్లాల భాస్కర్, పరిటాల పకీర్‌రెడ్డి, టంగుటూరు శివారెడ్డి, పల్లేటి రామకృష్ణారెడ్డి, తలారి రమేష్, కాచన శ్రీనివాసులరెడ్డి, ఆటో శ్రీను, డీలర్ మోష, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ విద్యార్థులకు ధ్రువపత్రాలు పంపిణీ

చిట్వేలి, జూన్ 24, ప్రభాతవార్త:

కంబైన్డ్ వార్షికశిక్షణ శిబిరం చిత్తూరులో పది రోజుల పాటు శిక్షణలో పాల్గొని శిక్షణ పూర్తిచేసుకున్న చిట్వేలి ఉన్నత పాఠశాల 30వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ ట్రూప్ విద్యార్థులకు సోమవారం పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్, ఎన్‌సీసీ అధికారి పసుపుల రాజశేఖర్ ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలపాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, దుర్గ రాజు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కేకే

చిట్వేలి, జూన్ 24, ప్రభాతవార్త:

సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయాన్ని సాధించి మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ ఆర్టీజీ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్‌ను సోమవారం రాజధాని అమరావతి సచివాలయ చాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు మరియు చిట్వేలి మండల తెదేపా అధ్యక్షులు కస్తూరి కోటేశ్వర చౌదరి పత్రికా ప్రకటనలో తెలిపారు. కేకే చౌదరి మాట్లాడుతూ మంత్రిగా నారా లోకేష్ మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేయడం నిరుద్యోగ యువతలో సంతోషాన్ని నింపిందన్నారు. ఐటీ రంగంలో పలు కంపెనీలను తీసుకొచ్చి అమరావతిని హైదరాబాదుకు ధీటుగా మరో హైటెక్ అమరావతిగా నిలిపే సత్తా మంత్రి లోకేష్‌కు ఉందని కేకే చౌదరి ఆశాభావం వ్యక్తం చేశారు.

## జాతీయ స్థాయిలో అన్నమాచార్య విద్యార్థుల ప్రతిభ

రాజంపేట అర్బన్, జూన్ 24, ప్రభాతవార్త:

రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇటివల జరిగిన స్వయం నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ టెక్నికల్ ఎన్‌హ్యాన్స్ అండ్ లర్నింగ్(ఎన్.పి.టి.ఈ.ఎల్) ఎగ్జామ్‌లో జాతీయ స్థాయిలో ఉన్న ఐఐటి, ఎన్ఐటి యూనివర్సిటీలతో పోటీ పడి 67వ స్థానం సొంతం చేసుకుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ తెలియజేశారు. ఇందులో 8మంది టాపర్స్ గానూ ఒకరు గోల్డ్ టాపర్‌గాను, 223 మంది సిల్వర్ టాపర్ గాను, 705మంది ఎలైట్ సాధించారని ప్రిన్సిపాల్ వెల్లడించారు. అనంతరం ఎన్.పి.టి.ఈ.ఎల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.కిశోర్ కుమార్‌లు అభినందించారు. ఈనెల 22వ తేది జరిగిన ఎన్.పి.టి.ఎల్ లోకల్ చాప్టర్ ఎన్.పి.ఓసి ఫెలిస్టేషన్ కమ్ అవేర్ నెస్ వర్క్ షాపులో 67వర్యాంక్ వచ్చినందుకు ఎన్.పి.టి.ఎల్ కో ఆర్డినేటర్ డాక్టర్ నంద్యాల కిశోర్ కుమార్ అవార్డు అందుకున్నారు. యాజమాన్యం, ప్రిన్సిపాల్, డీన్స్, వివిధ విభాగాల హెచ్‌వోడిలు, అధ్యాపకులు, డాక్టర్ నంద్యాల కిశోర్‌కుమార్‌ను అభినందించారు.

## అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

మైదుకూరు జూన్ 24, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఐసిడిఎస్ సెక్టారు పరిధిలోని అంగాన్వాడి కేంద్రాలలో సోమవారం గ్రాడ్యుయేసన్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండలం లోని సీతారామాంజనేయపురం, కృష్ణాపురం సచివాలయాల పరిధిలోని అంగాన్వాడి కేంద్రాలలో గ్రాడ్యుయేసన్ డే సంధర్భంగా అంగన్వాడి అహొనిస్తుంది కార్యక్రమాన్ని ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించారు.ఈ సంధర్భంగా ఐసిడిఎస్ సిడిపివో ఎస్.శ్రీదేవి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో ఐదు సంవత్సరములు పైబడిన పిల్లలను పాఠశాలలకు పంపించామన్నారు. అలాగే మూడు సంవత్సరములు నిండిన చిన్నారులను అంగన్నాడి కేంద్రంలో చేర్పించాలని తల్లులకు సూచించారు.అనంతరం తల్లులకు, చిన్నారులకు పూర్వప్రాథమిక విద్యా అవశ్యకత, బోధించే విధానం, అంగన్వాడి ఆహర పోషణ గురించి వివరించారు.అనంతరం ప్రీ స్కూల్ సర్టిఫీకెట్స్ అందించారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రశాంతి, అంగన్వాడి కార్యకర్తలు భారతి, ధనలక్ష్మీ, అనిత, అనూష, వేదమ్మ, మహాలక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌పై టిడిపి నాయకుల దాడి

గుర్రంకొండ, జూన్ 24, ప్రభాతవార్త

స్థానిక పోలీస్‌స్టేషన్‌పై సోమవారం సాయంత్రం టిడిపి నాయకులు దాడి చేసిన ఘటన వెలుగు చూసింది. స్థానికుల కథనం మేరకూ వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని అమిలేపల్లిగ్రామం దిగువ అమిలేపల్లికి చెందిన రమన భూమిని కోర్టులో వుందని గతంలో వైసిపి నాయకులు ఆక్రమణలో వుంది. అయితే ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం రావడంతో టిడిపి నాయకులు ఆ భూమి కంచెను తొలగించడంతో స్థల యజమాని టిడిపి నాయకులపై ఫిర్యాధు చేశారు. ఫిర్యాధు చేయడంతో పోలీసులు వారని పిలిపించారు. ఫిర్యాధు చేసిన వ్యక్తికి ఆసరాగా వచ్చిన వైసిపి నాయకుడు స్టేషన్‌లో మంతనాలు జరుపుతున్నాడని స్టేషన్ బయట వున్న టిడిపి నాయకులు ఎస్సై శ్రీనివాసులుపై దాడి చేసి అడ్డువచ్చిన వారిని కూడా టిడిపికి చెందిన ఆరుగురు నాయకులు చితకబాధినట్లు తెలిపారు. ఈ ఆరుగురిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తున్నట్లు తెలిసింది.విచారణ జరుపుతున్నట్లు కూడా పోలీసులు తెలిపారు.

## కారు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

రామాపురం, జూన్ 24, ప్రభాతవార్త:

మండలంలోని గువ్వల చెరువు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ఢీకొని గ్రీన్ అంబాసిడర్ రెడ్డి నాయక్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రామాపురం మండలం గువ్వల చెరువు గ్రామానికి బుక్కే రెడ్డి నాయక్ గ్రామ సచివాలయంలో అంబాసిడర్ లేబర్‌గా పని చేస్తున్నాడు. గువ్వల చెరువులో రోడ్డు దాటుతుండగా కడప వైపు నుంచి రాయచోటి వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో రెడ్డి నాయక్‌కు తలపై తీవ్ర రక్త గాయాలయ్యాయి. సంఘటనా స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.ఎల్.ప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## వేలం పాట..

కడప కార్పొరేషన్, జూన్ 24, ప్రభాతవార్త:

9 నెలల కాలానికి సంబంధించి (2024 జులై 1 నుంచి 2025 మార్చి 31 వరకు) పాత కూరగాయల మార్కెట్, కొత్త కూరగాయల మార్కెట్, గొర్రెలు, మేకల మాంసపు అంగళ్లు, ఎద్దుల మాంసం అంగల్లు, గొర్రెలు, మేకలు, ఎద్దుల వధశాల వాటికి వేలం నిర్వహించనున్నట్లు కడప నగరపాలక సంస్థ కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఒక ప్రకటనలో తెలిపారు. 26వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు వేలం పాటలు వాయిదా వేయడమైనది. కావునా ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని కోరారు.

### శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో

## ఇంటర్న్‌షిప్ తరగతులు ప్రారంభం

రాయచోటి, జూన్ 24, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం చివరి సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ఇంటర్న్‌షిప్ తరగతులను వెన్సీ టెక్నాలజీస్, తిరుపతి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటర్న్‌షిప్ స్టార్ట్ ఆప్‌ల సాంకేతికత విద్యార్థుల ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. నూతన విద్యా విధానంలో ఏఐసీటీఈ ఇంటర్న్‌షిప్ అంశాన్ని ప్రవేశపెట్టిందని తద్వారా విద్యార్థులు అకాడమిక్ చదువుకున్న అంశాలను వాస్తవ పరిస్థితులలో అన్వయించి రియల్ టైం నైపుణ్యాలను అందుకునేందుకు అవకాశాలు ఎక్కువ అని అభిప్రాయపడ్డారు. ఇంటర్న్‌షిప్ ప్రోగ్రా నందు క్షేత్ర నైపుణ్యాల సాధన, ట్రైనీగా చూపిన ప్రతిభతో శాశ్వత కొలువు, ఇంటర్ పర్సనల్ నైపుణ్యాలు, టీం వర్కింగ్ కల్చర్ డెసిషన్ మేకింగ్, స్కిల్స్ ప్రాబ్లం సాల్వింగ్ నైపుణ్యాలు సొంత మవుతాయని వివరించారు. సాఫ్ట్‌వేర్ రంగ సంస్థలే కాకుండా ట్విట్టర్, లింక్డ్ ఇన్, ఇన్‌స్ట్రాగ్రాం వంటి సంస్థలు కూడా ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పిస్తున్నాయని కొన్ని సంస్థలు ఆన్‌లైన్‌లో కూడా అవకాశాలు ఇస్తున్నాయని వివరించారు. ఇంటర్న్‌షిప్‌లో కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఉద్యోగ సాధనలో ముందంజలో నిలిచే అవకాశం ఉందని వివరించారు. కావునా విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగం, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెన్సీ టెక్నాలజీస్ ప్రతినిధి దుర్గ మరియు టెక్నికల్ సిబ్బంది, కళాశాల వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## దౌర్జన్యంగా వ్యవసాయ భూమి ఆక్రమించారని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

రాయచోటి, జూన్ 24, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట నియోజకవర్గం సుండుపల్లె మండలంలోని సుండుపల్లె గ్రామ పంచాయతీలో పద్ద తురకపల్లెకు సమీపంలో సర్వే నెంబరు 2731లో ఐదు ఎకరాలు భూమి తన పేరుతో సర్వే నంబరు 2732/2లో తన కుమారుడి పేరుతో భూమి ఆ భూమి పక్కనే భూమి గల రెడ్డయ్య అనే వ్యక్తి తన భూమిని దౌర్జన్యంగా జేసీబీతో చదును చేసి ఆక్రమించాడని సుండుపల్లె మండల కేంద్రంలోని కృష్ణానగర్‌కు చెందిన షేక్ అహ్మద్ బాషా సోమవారం అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. తన భూమి పక్కనే పొలం గల రెడ్డయ్య అనే వ్యక్తి తమ భూమిని ఆక్రమించాడనంటూ ఈ నెల 6వ తేదీన సుండుపల్లె పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇంత వరకు దౌర్జన్యంగా తన భూమిని ఆక్రమించిన రెడ్డయ్యపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదులో వివరించారు. తమ భూమిని ఎందుకు ఆక్రమించారని ప్రశ్నిస్తే అవసరమైతే నిన్ను కూడా జేసీబీతో తొక్కిసానతనంటూ బెదిరించడమే కాకుండా నీకు దిక్కున్న చోట చెప్పుకోపో అంటూ దౌర్జన్యం చేస్తున్నాడని ఫిర్యాదులో తెలిపారు. కావునా తన భూమిని దౌర్జన్యంగా ఆక్రమించిన రెడ్డయ్యపై తగు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలంటూ అహ్మద్ బాషా జిల్లా ఎస్పీకి అందజేసిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

## బాధ్యతలు స్వీకరించిన మంత్రి నారా లోకేష్

రాయచోటి, జూన్ 24, ప్రభాతవార్త:



నూతనంగా ఏపీ సచివాలయంలో బాధ్యతలు చేపట్టిన ఏపీ మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్రలకు టీడీపీ బీసీ సాధికార సమితి పాలక ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు) సచివాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన మంత్రులకు శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. విద్యా పరంగా ఆర్థికంగా పాల ఏకరుల ఎదుగుదలకు సహాయ సహకారాలు అందించాలని విన్నవించినట్లు తెలిపారు. అందుకు స్పందించిన మంత్రి పాల ఏకరుల కులస్థులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సాధికార సమితి పాల ఏకరి స్టేట్ కోఆర్డినేటర్ మల్లూరి జీవన్‌కుమార్ నాయుడు, టీడీపీ బీసీ సాధికార సమితి పాలేకరి రాజంపేట నియోజకవర్గ కమిటీ సభ్యుడు గురిగింజకుంట రెడ్డి మల్లప్ప నాయుడు, గురుగింజకుంట శివకుమార్ నాయుడు, రాయచోటి పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదర్‌వల్లీ, జావిద్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఖాదర్‌బాషా, స్టేట్ కమిటీ మెంబర్ నాగార్జున పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదిక కార్యక్రమాన్ని

## పటిష్టంగా నిర్వహించాలి



రాయచోటి, జూన్ 24, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదిక కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో సోమవారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టం - పీజీఆర్ఎస్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కలెక్టరుతో పాటు జేసీ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, ఎస్డీసీ రామసుబ్బయ్య ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎన్నికల అనంతరం మళ్లీ మొదలు పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం జరగాల్సిన ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మండల, డివిజన్, ప్రధాన కేంద్రాలలో క్షేత్ర స్థాయిలో కూడా నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించి బాధ్యతగా చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డీఎస్పీకి అభినందనలు

జమ్మలమడుగు, జూన్ 24, ప్రభాతవార్త:



జమ్మలమడుగు నియోజకవర్గంలో శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించిన డీఎస్పీ డా.యశ్వంత్‌కు మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణరెడ్డి, శివనాతరెడ్డిలు అభినందనలు తెలిపారు. సోమవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆయనను కలిసి అభినందించారు. అనంతరం డీఎస్పీ అభినందనలు తెలిపినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పొన్నతోట శ్రీనివాసులు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి తుమ్మలూరు మల్లికార్జున, మోరగుడి పాండు, మైలవరం రాజారెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇటుకల బట్టీల్లో బూడిదవుతున్న వృక్ష సంపద...!

## నేలకొరుగుతున్న భారీ వృక్షాలు...!! పట్టించుకోని అధికారులు ...!!!

**మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :**

ఇటుకల తయారీ దారులు భారీ వృక్షాలను ఇష్టారాజ్యంగా నరికి వేస్తున్నారు. పొలాలు, కొండలు, గుట్టల్లో ఉన్న వృక్షాలను నరికివేసి ఇటుకలను తయారు చేస్తున్నారు. రైతుల పొలాలు, గట్లులో ఉన్న కానుగ, వేప, నేరేడు, పచ్చారు, చింత వంటి రకాల చెట్లను కొని మట్టితో తయారు చేసిన ఇటుకలను కాల్చేందుకు వినియోగిస్తున్నారు. దీని వల్ల భారీగా వృక్ష సంపద అంతరంచిపోతోంది. తంబళ్ళపల్లె, మదనపల్లె నియోజకవర్గాల్లో గత పదేళ్ళుగా భారీ వృక్షాల నుంచి చిన్నస్థాయి చెట్ల వరకు వీరి చేతిలో నేల కొరిగాయి. మామూలుగా ఇటుకలను కట్టెలతో కాకుండా వరి పొట్టు, చెనగపొట్టు, బొగ్గులతో తయారు చేయవచ్చు. వీటితో తయారు చేస్తే ఖర్చు ఎక్కవ అవుతుందని భావించిన ఇటుకలు తయారు చేసే యజమానులు తక్కువధరకు లభించే కట్టెలతో తయారు చేస్తున్నారు. ఒకప్పుడు రోడ్డు పక్కన, పొలాలు, గట్టు, కొండలు మద్యన విస్తారంగా ఉండే చెట్లు కేవలం ఇటుకల తయారీ కోసమే నరికి వేశారు. గతంలో వంట చెరుకుకు ఎక్కువుగా ఈ చెట్లను నరికివేస్తుండగా గ్యాస్ వినియోగంలోకి రాగానే కట్టెల వినియోగం తగ్గింది. అయితే ఇటుకల బట్టీదారులు చెట్లు నరికివేయడం వల అంతరించిపోతున్నాయి. ఒక్కో ఇటుకను రూ.8 కు పైగా అమ్ముతున్నారు. ప్రతి వ్యాపారికి మంచి లాభాలు వస్తున్నాయి. వ్యవసాయం పనులు వదలి కొందరు ఈ పరిశ్రమపై ఆధారపడుతున్నారు. అయితే ఈ ఇటుకల తయారీ వల్ల పచ్చదనం నశించిపోతోంది. కట్టెలతో కాకుండా పొట్టుతో కాల్చితే పచ్చదనం కాపాడుకునే అవకాశం ఉంటుంది. వాల్టా చట్టం ప్రకారం చెట్లను నరకకూడదు. ఒక వేళ నరకాలన్నా రెవెన్యూ అధికారుల అనుమతి తప్పనిసరి ఉండాలి. రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండానే రహస్యంగా నరికివేస్తున్నారు. భారీ స్థాయిలో చెట్లు



ఇటుక బట్టీలో కాలచడానికి ఉంచిన దుంగలు పాతచిత్రం

నరికివేయడం వల్ల వర్షాలు సక్రమంగా పడకపోవడం, ఎండలు ఎక్కువుగా ఉండడం జరుగుతాయన్న విషయాన్ని మరిచిపోకూడదు.

# అధికారంలో ఉన్నప్పుడు జిల్లా అభివృద్ధిని విస్మరించిన జగన్

**ప్రొద్దుటూరు, జూన్ 24, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్న వైయస్ జగన్‌మోహన్ రెడ్డి సొంత కడప జిల్లాను అభివృద్ధి చేయడంతో ఏ మాత్రం పట్టించుకోకుండా అధికారం కోల్పోయాక జిల్లా సమావేశాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా కడప ఉక్కు ఫ్యాక్టరి నిర్మించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రొద్దుటూరు పాలకేంద్రం తెరిపిస్తారని, చెన్నూరు చక్కెర ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభిస్తారని చెప్పినా జగన్‌మోహన్ రెడ్డి జిల్లాలో ఏ ఒక్క చిన్న పరిశ్రమ కూడ నెలకొల్పిన పాపాన పోలేదన్నారు. కేవలం కొంతమంది అరాచక వాదులు వెంటబెట్టుకొని టిడిపి అధినాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును, నారా లోకేష్‌ను ఎక్కించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కేవలం ఎన్నికలలో ప్రతిపక్ష హోదా కూడ రాకుండా దారుణమైన ఓటమిని వైసిపి చవి చూసిందని అన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని ఎన్నో సార్లు రాబోయే ఎన్నికలలో ఓటమించింది మాజీ ఎమ్మెల్యేగా మిగిలిపోతావని చెప్పానన్నారు. తాను చెప్పినట్లుగానే ప్రజలు మాజీ ఎమ్మెల్యేను చేశారని అన్నారు. అధికారంలో ఉండగా రాచమల్లు తనపై ఎన్నో అక్రమ కేసులు పెట్టారని మా కుటుంబాలనే వేధించారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న తాను ప్రజల పక్షాన ఉండి ప్రజల కోసం పనిచేశానని తెలిపారు. కానీ మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి సంవత్సరం వరకు ఏమి మాట్లాడను అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అంటే ఈ సంవత్సరం అంతా ప్రజలను వారి సమస్యలను పట్టించుకోని నువ్వు నాయకుడు ఎలా అవుతావు అని ప్రశ్నించారు. ఎప్పుడైనా ప్రజలకు సమస్యలు ఏర్పడితే పోరాటం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పాలనలో ఎలాంటి దౌర్జన్యాలు, కక్ష సాధింపు చర్యలకు దూరంగా




ఉండాలని తమ నాయకుడు చంద్రబాబు చెప్పారన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రభుత్వం మారిన అధికారుల తీరు మారలేదన్నారు. ఇంకా వైసీపీకే కొమ్ముకాస్తున్నారన్నారని అలాగే కొనసాగితే అధికారులు తీవ్ర పరిణామం ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఇప్పటినుండి ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తతో పాటు ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా తాను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ప్రవీణ్ నిత్యం ప్రజల పక్షాన ఉంటాడని ప్రజల కోసమే జీవిస్తాడని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు దస్తగిరి, పద్మనాభ రెడ్డి, కరీముల్లా, సురుసుర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేస్తాం

**మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి**



**మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :**

పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకొంటామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. సోమవారం ఆమె కౌన్సిలర్లు, వైస్‌ఛైర్మెన్‌లు, కమీషనర్‌లతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ఇన్నాళ్ళు ఎన్నికల కోడ్ ఉన్నందువల్ల ప్రజాసమస్యల పట్ల చర్యలు తీసుకోలేకపోయామన్నారు. పట్టణంలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి గుత్తేదారులను పిలిపించి త్వరగా పనులు చేపట్టేందుకు చొరవ చూపుతామన్నారు. అదే విధంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కూడా చర్యలు తీసుకొంటామన్నారు. ముఖ్యంగా వర్షా కాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నీటిఎద్దడి నివారణ, వీధిదీపాల మరమ్మత్తులకు సంబంధించి వెంటనే చర్యలు ఉంటాయన్నారు. అధికారులు కూడా పారిశుద్ధ్య నిర్వహణ పట్ల చొరవ చూపాలన్నారను. ప్రతి వార్డులో పర్యటించి ప్రజాసమస్యలను గుర్తిస్తామన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, నూర్‌అజాంలు మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కమీషనర్ ప్రమీళ, కౌన్సిలర్లు ఆర్‌వి.శివారెడ్డి, ఎస్‌వి.రమణ, మేస్త్రీ శ్రీనివాసులు, పాల్ చంద్రశేఖర్, మెబీనా, ఖాజా అధికారులు పాల్గొన్నారు.

# విముక్తి కల్పించండి- బాధితురాలు కృష్ణవేణి



**కడప వైద్యవిభాగం, జూన్ 24, ప్రభాతవార్త:**

రిటైర్డ్ ఎస్సై పెంచలయ్య వేధింపుల నుంచి తమకు విముక్తి కల్పించి మాపై నమోదు చేయించిన తప్పుడు కేసులను ఉపసంహరించేలా చూడాలని బాధితురాలు కృష్ణవేని కోరారు. సోమవారం కడప నగరంలోని వైఎస్ఆర్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణవేణి తన కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడారు. ఏడాది కిందట తాను ఏడు బస్సులను కొనుగోలు చేశామన్నారు. అప్పుడు ఆర్థికంగా చేతి బదులుగా కొంత మేర నగదు ఇచ్చిన రిటైర్డ్ ఎస్సై పెంచలయ్య గత కొన్ని రోజులుగా ఆ బస్సులను తనకు ఇచ్చేయాలని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. బస్సుల కొనుగోలు సమయంలో ఇచ్చిన డబ్బును ఇచ్చేస్తామని చెప్పినప్పటికీ పట్టించుకోకుండా తన భర్త రవికుమార్‌తో పాటు తమ కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు నమోదు చేసి పోలీసు స్టేషన్ల చుట్టూ తిప్పించుకుంటున్నారన్నారు. ప్రస్తుతం ఒక బస్సును తిరగకుండా ఆపివేయడంతో పాటు పోలీసు శాఖ పనిచేసిన సమయంలో ఉన్న పరిచయాలను అడ్డుపెట్టుకొని తమను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాడన్నారు. ఈ విషయంపై తమకు తగిన న్యాయం చేసి ఆదుకోవడంతో పాటు రిటైర్డ్ ఎస్సై పెంచలయ్య దౌర్జన్యాల నుంచి విముక్తి కల్పించాలని కోరుతున్నామన్నారు.

# పర్యావరణ సమతుల్యత కోసం మొక్కలు నాటాలి

**పులివెందుల, జూన్ 24, ప్రభాతవార్త ః**



పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ఒక చెట్టు అమ్మకోసం కార్యక్రమాన్ని సోమవారం పులివెందులలోని మెడికల్ కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఎన్ఎంసీ బృందంలోని మహేష్ ఈ కార్యక్రమంలో పాల్గొని మెడికల్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శశిభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత కోసం దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రతి ఒక్కరు అమ్మకోసం ఒక చెట్టు నాటాలని పిలుపునివ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరు ఈ నినాదాన్ని అందుకుని వారి వారి తల్లుల జ్ఞాపకార్థం మొక్కలు నాటాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి, బీజేపీ నాయకులు భానుప్రకాష్, రాజశేఖర్, మహేష్, సుష్మ, నవీన్, శ్రీరాములు, మురళి, విష్ణు, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలనపై అవగాహన ర్యాలీ

**తొండూరు, జూన్ 24, ప్రభాతవార్త ః**



మలేరియా నిర్మూలనపై తొండూరులో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రేష్మా ఆధ్వర్యంలో సిబ్బంది, ప్రజలతో కలిసి మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు రేష్మా మాట్లాడుతూ దోమలు పెరగకుండా, కుట్టకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే ఆసుపత్రులకు వెళ్లి రక్తపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అనంతరం మల్లేల, మడూరు గ్రామ ఆరోగ్య కేంద్రాల్లో జరగుతున్న అడల్డ్ బీసీజీ వ్యాక్సినేషన్‌ను హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, క్షయ సూపర్‌వైజరు నాగలానాయక్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిణి రమణమ్మ, సూపర్‌వైజరు శశికళ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలి

**వేంపల్లె, జూన్ 24, ప్రభాతవార్త ః**



ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఆర్థికసాయం అందించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్.తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని, ఇటీవలే ఏరువాక పౌర్ణమి కూడా అయిపోయిందన్నారు. వ్యవసాయ కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. రైతులకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20వేల ఆర్థిసాయం అందిస్తామని టీడీపీ తన ఎన్నికల మేనిఫెస్టోలో, బాబు షూరిటీలో పేర్కొనడం జరిగిందన్నారు. అదే విధంగా కౌలు రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో కూడా అన్నా క్యాంటిన్లను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తులసిరెడ్డి కోరారు.

# ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకాలు

**పులివెందుల, జూన్ 24, ప్రభాతవార్త ః**



బ్రాహ్మణపల్లె జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి ప్రోత్సాహక నగదు బహుమతులు అందించారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఎన్.హైందవికి రూ.5వేలు, ద్వితీయస్థానంలో నిలిచిన ఎల్.మనోజ్ఞకు రూ.3వేలు, తృతీయస్థానంలో నిలిచిన ఎల్.చరితకు రూ.2వేలు అందించారు. అలాగే వికలాంగుల సంస్థ ఛైర్మన్ కె.జనార్ధన్ రెడ్డి ఆయన సేవా సంస్థకు రూ.10 వేలు వితరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె, లింగాల, తొండూరు మండలాల టీడీపీ ఇన్‌ఛార్జులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, విశ్వనాథరెడ్డి, వెన్నపూస శివమోహన్‌రెడ్డి, తెదేపాకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటి కాలుష్యంపై తస్మాత్ జాగ్రత్త

**తంబళ్లపల్లె, జూన్ 24, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రతి గ్రామంలో తాగునీటి కాలుష్యం లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని ఎంపీడీవో కృష్ణమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అశోక్‌లు హెచ్చరించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు, వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బందితో జరిగిన సమీక్షలో వారు మాట్లాడుతూ మండలంలో వర్షం ప్రభావంతో తాగునీటి కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉందని అధికార యంత్రాంగం ముందస్తుగా తాగునీటి పరీక్ష పరికరాల ద్వారా నీటిని సేకరించి ల్యాబ్‌కు పంపడానికి సహకరించాలన్నారు. తాగునీటి పరీక్ష పరికరాల ద్వారా నీటిని సేకరించి ల్యాబ్‌కు పంపడానికి సహకరించాలన్నారు. తాగునీటి వనరుల వద్ద పారిశుధ్యంతో పాటు దోమల నివారణకు మలాతియన్ పిచికారి, వాటర్ ట్యాంకుల్లో బ్లీచింగ్‌తో శుభ్రం చేయించాలని అదే విధంగా ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై సూచనలు, సలహాలు చేయాలని తెలిపారు. మండలంలో ఎక్కడైనా తాగునీటి కాలుష్యం, పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్‌ఆర్‌ఎల్‌ఎం పథకంతో మహిళలకు మహర్ధశ



**తంబళ్లపల్లె, జూన్ 24, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె నియోజకవర్గంలోని మహిళలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఆర్‌ఎల్‌ఎం పథకం ద్వారా రెండు సౌకర్యం లభించి తద్వారా వారుపలు రకాల వ్యవసాయేతర, జీవనోపాధి, మినీ పరిశ్రమలు ఏర్పాటుతో ఆర్థికాభివృద్ధి సాధించడం ఖాయమని ఏపీఎం గంగాధర్ సూచించారు. సోమవారం వెలుగు కార్యాలయంలో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సారథ్యంలో ఏపీ సర్ఫ్ మరియు ఎన్‌ఆర్‌ఎల్‌ఎం పథకంలో భాగంగా ఎస్‌వీఈపీ, ఎంఈడీ, ఓఎస్‌ఎఫ్ పథకాల ద్వారా వమిళలకు రుణ సౌకర్యం కల్పించడానికి ఐదేళ్ల ప్రాజెక్టు తంబళ్లపల్లెకు రావడం శుభ పరిణామమన్నారు. ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా మహిళలు రుణాలు పొంది సకాలంలో చెల్లించే పొందిన రుణాలతో పాడియావులు, గొర్రెలు, చిరు వ్యాపారాలు తమకు తోచిన ఆదాయ వనరులను ఎంచుకొని అభివృద్ధిలోకి రావాలని సూచించారు. ప్రాజెక్టు ఏపీఎం సునీల్ మాట్లాడుతూ ఈ పైలెట్ ప్రాజెక్టులో మహిళలకు 50 వేల నుంచి రూ.లక్ష వరకు తక్కువ వడ్డీతో రుణ సౌకర్యం లభిస్తుందని ఈ రుణాన్ని విడతల వారీగా సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ పైలెట్ ప్రాజెక్టు సద్వినియోగం చేసుకోవడంలో మహిళా సంఘాలు చొరవ చూపాలని సూచించారు. ప్రాజెక్టు నిర్వహణలో సీఆంర్పీల పాత్ర కీలకమని వారి నియామకం అనంతరం ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ప్రాజెక్టు నిర్వహణ మారుమూల గ్రామాలలోని మహిళా సంఘ సభ్యులు అవగాహన కలిగి లబ్ధి పొంది ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూచించారు. అనంతరం ప్రాజెక్టు నిర్వహణపై మహిళా సంఘాలు, సంఘ మిత్రలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీలు ఆదిలక్ష్మి, అంశీరా బేగం, భద్రయ్య, మహిళా సంఘ సభ్యులు, సంఘ మిత్రలు పాల్గొన్నారు.

# స్కూటర్ ఢీ, వ్యక్తికి గాయాలు

**ఖాజీపేట, జూన్ 24, ప్రభాతవార్త:**

స్కూటర్ ఢీ కొట్టి వ్యక్తికి గాయాలైన ఘటన సోమవారం ఖాజీపేట పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెలితే భాకరాపురం గ్రామానికి చెందిన రామారెడ్డి అనే వ్యక్తి రోడ్డు దాటుతుండగా స్కూటర్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో రామారెడ్డికి గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో కడపకు తరలించారు.

# రెడ్డి సేవా సంఘం సహకారంతో అన్నదానం

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 24, ప్రభాతవార్త:**

శివోహం అన్న ప్రసాద సేవాసంఘం వారి ఆధ్వర్యంలో సోమవారం రెడ్డి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శివోహం అన్న ప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద సేవను తాము నిర్విరామంగా కొనసాగిస్తున్నామని, ఈ తరుణంలో సోమవారం రెడ్డి సేవా సంఘం సహకారంతో నిర్వహించిన అన్న ప్రసాద సేవలో అధ్యక్షుడు డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి పాల్గొని దాదాపు 800మందికి అన్న ప్రసాదం అందజేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటి ఉపాధ్యక్షుడు మురికూటి సూర్యనారాయణ, సభ్యులు విష్ణు, నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ కాలేజి వసతుల పరిశీలన



**పులివెందుల, జూన్ 24, ప్రభాతవార్త ః**

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కె.వెలమవారిపల్లె పరిసర ప్రాంతాల్లో నిర్మించిన వైఎస్ఆర్ వైద్య కళాశాల, ఆసుపత్రి వసతులను ఎన్ఎంసి బృందం సోమవారం పరిశీలించింది. బృందంలోని మహేష్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి వసతులను పరిశీలించారు. ఆయన వెంట మెడికల్ కాలేజి బృందంతో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ మల్లేశ్వరి వెంట ఉండి ఆసుపత్రిలో ఉన్న వసతులను ఆయనకు వివరించారు. ఆసుపత్రిలోని లేబొరేటరీ, అత్యవసర విభాగం, ఓపీ, తదితర వాటిని పరిశీలించారు. వైఎస్ఆర్ మెడికల్ కళాశాలకు ఇప్పటివరకు అనుమతులు రాలేదని, వైఎస్ఆర్ మెడికల్ కళాశాలకు సంబంధించి ప్రభుత్వం ఎన్ఎంసీకి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ మేరకు పరిశీలన చేసినట్లు తెలిపారు.

# ఈనెల 29న జాతీయ లోక్ అదాలత్

**కడప లీగల్, జూన్ 24, ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా ఈనెల 29వ తేదీ జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ బాబాఫకృద్దీన్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. మరింత సమాచారం కోసం 08562-258622, 244622 నంబర్లను సంప్రదించవచ్చన్నారు.